శంకర్‌నాయక్ తండాలో నిల్వచేసిన బెల్లాన్ని చూపుతున్న ఎస్సై రమేశ్‌బాబు

22 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

నెల్లికుదురు, సెప్టెంబర్ 24 : అక్రమంగా నిల్వ చేసిన 22 క్వింటాళ్ల నల్లబెల్లం, 2 క్వింటాళ్ల పటికను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై రమేశ్‌బాబు కథనం ప్రకారం... మండలంలోని ఆవులేగతండాకు చెందిన గుగులోత్ నరేశ్, నల్లగుట్టతండాకు చెందిన బానోత్ బాలు చిత్తూరు జిల్లా నుంచి నిషేధిత నల్లబెల్లాన్ని కొనుగోలు చేసి, జామతండా శివారు శంకర్‌నాయక్ కాలనీలోని గుగులోత్ సుమన్ ఇంట్లో నిల్వ చేశారు. పక్కా సమాచారం మేరకు మంగళవారం తండాలో దాడులు నిర్వహించగా, 44 బస్తాల్లో 22 క్వింటాళ్ల నల్లబెల్లం, నాలుగు బస్తాల్లో రెండు క్వింటాళ్ల పటిక లభ్యమైంది. బెల్లం విలువ రూ.2.40లక్షలు ఉంటుంది. ఇద్దరిపై కేసు నమోదు చేసి బెల్లం, పటికను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

మతిస్థిమితంలేని వ్యక్తిని కుటుంబసభ్యులకు అప్పగిస్తున్న బ్లూకోల్ట్స్ సిబ్బంది

మతిస్థిమితం లేని వ్యక్తిని

బంధువులకు అప్పగింత

సీరోలు పోలీసులకు ప్రశంసలు

కురవి(సీరోలు), సెప్టెంబర్ 24 : మతిస్థిమితం లేని ఓ వ్యక్తిని సీరోలు బ్లూకోల్ట్స్ పోలీసులు కాపాడి బంధువులకు అప్పగించారు. సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామ శివారులోని పంట పొలాల్లో ఓ వ్యక్తి తిరుగుతున్నట్లు డయల్ 100కు కాల్ రావడంతో సీరోలు పోలీస్‌స్టేషన్ బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్ విద్యాసాగర్, రాము వెంటనే స్పందించారు. వెంటనే కొత్తూరు(సీ) గ్రామానికి చేరుకొని గ్రామానికి చెందిన తండా మల్లయ్య, బానోత్ రాందాస్ సహకారంతో పొలాల్లో తిరుగుతున్న వ్యక్తిని బయటకు తీసుకొచ్చి వివరాలు తెలుసుకున్నారు. మరిపెడ మండలం ఉల్లేపల్లి శివారు లూనావత్‌తండాకు చెందిన 65 ఏళ్ల బానోత్ సిరి అని నిర్ధారించుకొని, అతడి కుటుంబ సభ్యురాలైన బానోత్ కవితకు సమాచారం అందించారు. ఆమె ఘటనా స్థలానికి రావడంతో మతిస్థిమితం లేని వ్యక్తిని అప్పగించారు. మతిస్థిమితం లేని వ్యక్తిని కాపాడిన సీరోలు బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్స్‌ను స్థానిక ప్రజలు అభినందించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331774

★Doctor/Gynaecologist (DGO/MS), X-Ray Technician, Lab Technicians, PRO's, Staff Nurses, Receptionist to work in Multispeciality Hospital in Madikonda, Hanamkonda. Cell: 9951020366
NTW-314815

★ We are Hiring **PHARMACIST** (B.Pharmacy /M.Pharmacy). Fresher/ Experienced, PCI Certificate Must. Receptionist with 1Year experience (Min) Anaesthesia Technician with 2 Years experience(Min) Send your Resume to koorapatiads@gmail.com for more information Cont: **7337222096**.
NTW-326335

PLOT FOR SALE

★హన్మకొండ KITS కాలేజీ, అంబాల రోడ్డుకు మరియు ముచ్చర్ల రోడ్డుకు కొత్తగా వస్తున్న హైవేకు దగ్గర్లో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మకానికి కలదు. సంప్ర: సెల్: 9553255936
NTW-326316

BUSINESS OFFER
★మీరు ఒక దుకాణదారా? మీకు ప్రతినెలా ఆదాయం కావాలా? మీ దుకాణానికి ప్రచార ప్రకటనలు జోడించి ప్రతినెలా 7,000/- ఇస్తాము. Ph: 9948000371, 9948000373.
NT-338751-All

CHANGE OF NAME
★I, **Velpula Chandu Sai** S/o **Velpula Veera Swamy** R/o 7-1-360/48, Padmakshi Colony, Hanamkonda, Warangal, Hanumakonda - 506001, T.G. Declare that I changed my name from **VELPULA CHANDU SAI** to **VELPULA PREM CHANDU.**
NTW-000

CHANGE OF NAME
★I, **MOHAMMED KHAYYUM,** S/o. **MOHAMMED SHAIK AHMEED,** R/o. H.No.11-23-768, L.B. Nagar, Kamini Beedi Function Hall, Warangal - 506002, Telangana, India have changed my father name from **AHMAD** to **MOHAMMED SHAIK AHMEED** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, **MOHAMMED KHAJA KHAMRODDIN** S/o **MOHAMMED AHMED MOHIUDDIN,** R/o H.No. 9-3-40, Charbowli, Girmajipet, Warangal City & District -506002, T.S., India have changed my name to **MOHAMMED KHAJA KHAMRUDDIN** and solemnly declare.
NTW-000

CHANGE OF NAME
★I, **BILAL MOHIUDDIN** S/o **MOHAMMAD SULTAN MOHIUDDIN** R/o H.No.13-3-16, Phatak Street, Matwada, Warangal - 506002, T.S., India have changed my name to **MOHAMMED BILAL MOHIUDDIN** and solemnly declare.
NTW-000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

రైతులకు నష్ట పరిహారం అందించాలి

కలెక్టర్‌కు మాజీ మంత్రి సత్యవతి వినతి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ మంత్రి సత్యవతిరాథోడ్

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 24 : ఇటీవల కురిసిన వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ కోరారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. అతిభారీ వర్షాల వల్ల జిల్లాలోని రావిరాల, సీతానాగారం, పురుషోత్తమాయగూడెంలో రైతుల పంటలు పెద్దఎత్తున దెబ్బతిన్నాయని, చెరువులకు గండ్లు పడడం వల్ల మరి కొంతమంది రైతుల పొలాల్లో ఇసుక మేటలు వేశాయన్నారు. పంటలు నష్టపోయిన రైతులందరికీ ప్రభు త్వం పారదర్శకంగా సర్వే చేసి తగిన నష్టపరిహారం అందించాలన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

కౌన్సిలర్ దాసరి రావిశ్‌అర్షిక నానమ్మ గురువమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మంగళవారం మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. గురువమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, యాళ్ల మురళీధర్‌రెడ్డి, రఘు, శ్రీను, హరి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రేషనలైజేషన్ జీవోను ఉపసంహరించుకోవాలి

తొర్రూరు: జీవో 25ను ఉపసంహరించాలని ఉపాధ్యాయుల నిరసన

కురవి(సీరోలు), సెప్టెంబర్ 24 : తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సీరోలు మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని కాంపల్లి పాఠశాలలో సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు రమేశ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన రేషనలైజేషన్ జీవో నంబర్ 25ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మూసివేసి, కార్పొరేట్‌పరం చేయడానికే జీవో విడుదల చేశారన్నారు. ప్రభుత్వం ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒక ప్రధానోపాధ్యాయుడి పోస్టును మంజూరు చేసి, తరగతికో టీచర్‌ను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలని కోరారు. కేజీబీవీల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది శ్రమ దోపిడీకి గురవుతున్నారని అన్నారు. కేజీబీవీ టీచర్లను రెగ్యులర్ చేసి వారికి మినిమం టైం స్కేల్‌ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు బాబురావు, మండల ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, మనోహర్, సునీల్‌కుమార్, సుభాషిణి, వీరేందర్, రమేశ్, రవికిరణ్, రామలింగం, బాల్య, కిరణ్‌కుమార్, వేణు, రవీందర్, రహీమొద్దీన్ పాల్గొన్నారు.

జీవో 25 వెంటనే సవరించాలి

తొర్రూరు, సెప్టెంబర్ 24 : జీవో నంబర్ 25 ఉత్తర్వులను వెంటనే సవరించాలని మండలంలోని ఉపాధ్యాయులు మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పీఆర్టీయూ టీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు విప్లవ్‌రెడ్డి, ముత్తిలింగం మాట్లాడుతూ..ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఉత్తర్వులు అశాస్త్రీయంగా ఉన్నాయని వాటిని వెం టనే సవరించాలన్నారు.కార్యక్రమంలో యాకూబ్‌రెడ్డి, సంపత్, ఉప్పలయ్య, రాకేశ్, యాకయ్య, రవీందర్ పాల్గొన్నారు.

జీవోను సవరించాలి

మహబూబాబాద్ రూరల్ : ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం విద్యాశాఖ జారీ చేసిన జీవోను వెంటనే సవరించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు చుంచు శ్రీశైలం కోరారు. మంగళవారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మూతపడిన ప్రభుత్వపాఠశాలలు తెరిపిస్తామని సీఎం చేసిన ప్రకటనలకు విరుద్ధంగా విద్యాశాఖ బడులను మూసివేసే ప్రక్రియను మానుకోవాలన్నారు. ఒకరు లేదా ఇద్దరు టీచర్లు 18 సబ్జెక్టులను బోధించటం ఎలా సాధ్యపడుతుందన్నారు. టీచర్ల బదిలీల విషయంలో ఒకవిధంగా, సర్దుబాటు విషయంలో మరో లా వ్యవహరించడం సరికాదన్నారు. కార్యక్రమంలో భిక్షపతి, సువర్ణ, నరేశ్, రవికుమార్, హరి, స్వరూప పాల్గొన్నారు.

కార్మిక పక్షపాతి ముక్తార్ పాషా

సభలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

బయ్యారం, సెప్టెంబర్ 24: కార్మిక పక్షపాతి ముక్తార్ పాషా అని సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సాధినేని వెంకటేశ్వరావు, రాష్ట్ర నాయకులు గోవర్ధన్ అన్నారు. భారత కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి, సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యుడు ముక్తార్ పాషా నాలుగో వర్ధంతి సభను మంగళవారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రంలో జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అధ్యక్షతన సభ, బైక్ ర్యాలీ, కొత్తపేటలో స్థూపానికి శంకుస్థాపన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మిక ఉద్యమంలో పాషా అగ్రస్థాయి నాయకుడని, ఆదివాసీ, దళిత, మైనార్టీ, పేదప్రజల పక్షపాతి అన్నారు. ఆయన మరణం విప్లవ ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జడ సత్యనారాయణ, సీతారామయ్య, గుజ్జు దేవేందర్, శివారపు శ్రీధర్, ఊకే పద్మ, ఎడంపాక శ్రీశైలం, మాదంశెట్టి నాగేశ్వర్‌రావు, నాయకులు వెంకటయ్య, నర్సక్క, రాకేశ్, రామగిరి భిక్షం, మోకాళ్ల రమేశ్, తుడుం వీరభద్రం, ఏపూరి వీరభద్రం, నరసింహ పాల్గొన్నారు.

లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి

కేంద్రంప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఇఫ్టూ నాయకులు

బయ్యారం, సెప్టెంబర్ 24: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్స్ రద్దు చేయాలని ఐఎఫ్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లకంటి సూర్యం అన్నారు. లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా బయ్యారం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని గాంధీసెంటర్‌లో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరణ చేస్తూ, కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా తీసుకొచ్చిన లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలన్నారు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్మిక వర్గం ఏకతాటిపైకి వచ్చి పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జక్కుల యాకయ్య, నాయకులు పూజల లచ్చయ్య, బత్తుల కృష్ణ, గుట్టయ్య, వెంకన్న పాల్గొన్నారు.

పేదల ఇండ్లను కూల్చొద్దు

తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 24 : పట్టణంలో పేదలు కట్టుకున్న ఇండ్లను కూల్చొద్దని సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్‌సారధి అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మార్వో సెంటర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20ఏండ్లుగా నివాసముంటున్న పేదల ఇండ్లు ఇటీవల కురిసిన వర్షానికి కూలి పోయాయని, మళ్లీ ఒక రూమ్ నిర్మించుకునే క్రమంలో రెవెన్యూ అధికారులు మహిళపై దౌర్జన్యం చేసి, ఇంటిని నేలమట్టం చేశారని అన్నారు. ఇది సరైన విధానం కాదన్నారు. రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులు అత్యుత్సాహంతో పేదల ఇండ్లను కూల్చడం తగదన్నారు. కూల్చివేతలు ఆపకపోతే సీపీఐ ఆధ్వర్యంలో దశల వారీగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, సాంబలక్ష్మి, శ్రావణ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టుల పంపిణీ

తొర్రూరు, సెప్టెంబర్ 24 : సర్కారు బడుల బలోపేతానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రా వడం అభినందనీయమని పాఠ శాల హెచ్‌ఎం ప్రభాకర్ అన్నారు. మండలంలోని మాటేడు జ డ్పీహెచ్‌ఎస్ విద్యార్థులకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆఫ్ తొ ర్రూరు సేవా తరుణి ఆధ్వర్యంలో పెరుమాండ్ల రమేశ్, స్వాతి దంపతుల కూతురు ఆశ్రితగౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని 8వ తరగతి విద్యార్థులకు టై, బెల్టులు, ఎన్‌ఎంఎంఎస్ నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఫ్‌డబ్ల్యూసీ డాక్టర్ వీ శారద, క్లబ్ జోన్ చైర్‌పర్సన్ రేవూరి శ్రీదేవి, క్లబ్ కార్యదర్శి రాధిక, కోశాధికారి మని, డీసీ శైలజ, ఉమాదేవి, రజిని, సంధ్యారాణి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు శ్రీధర్‌రెడ్డి, హేమలత, ఎల్లగౌడ్, సంజయ్‌కుమార్, శోభ, సునీత తదితరులు పాల్గొన్నారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 24 : శిక్షణ తరగతులను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని, విద్యార్థుల నుంచి సత్ఫలితాలను పొందాలని మండల నోడల్ ఆఫీసర్ రాందాస్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం హరివిల్లు ప్రైమరీ స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇక్కడ పొందిన ఉపాధ్యాయులు తరగతి గదుల్లో అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీలు లింగమూర్తి, చంద్రశేఖర్, పెరుమాండ్ల యాకయ్య పాల్గొన్నారు.

సేవా గుణాన్ని అలవర్చుకోవాలి

తొర్రూరు, సెప్టెంబర్ 24: యువత చదువుతోపాటు సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బీ రాములు సూచించారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం యూనిట్-1, యూనిట్ -2 ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో ఎన్‌ఎస్‌ఎస్ డేను నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాల్యానాయక్, సుజాత, సీనియర్ అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రవీందర్‌రెడ్డి, శాంతికుమార్, ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు.

గార్లలో..

గార్ల : విద్యార్థులు సేవాభావాన్ని కలిగిఉండాలని జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ చాంప్ల అన్నారు. మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో మంగళవారం జాతీయ సేవా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పలువురు ఉత్తమ అధ్యాపకులను సన్మానించారు.కార్యక్రమంలో అధ్యాపకులు అడపాల ప్రసాదరావు, రవీందర్. సోమన్న, రాంబాబు, జోగ్య, సత్యనారాయణ, స్రవంతి, సంధ్య, సుజాత పాల్గొన్నారు.

ఈ-పాస్ మిషన్ ద్వారా విక్రయించాలి

నెల్లికుదురు, సెప్టెంబర్ 25 : విత్తన, పురుగు మందులు, ఎరువుల డీలర్లు ఈ-పాస్ మిషన్ ద్వారా విక్రయాలు జరపాలని వ్యవసాయ సహాయ సంచాలకుడు శ్రీనివాస్ డీలర్లను ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన పురుగు మందులు, ఎరువులను విక్రయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యాస్మిన్, డీలర్లు పాల్గొన్నారు.

మతోన్మాదం నుంచి దేశాన్ని కాపాడుకుందాం..

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 24 : మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకుందామని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు మండల వెంకన్న అన్నారు. మంగళవారం పట్టణంలో సత్యాశోధక్ సమాజ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్త్రీ విద్యకు కృషి చేసిన గొప్ప వ్యక్తి పూలే అని, కుల నిర్మూలన కోసం అనేక చైతన్య యాత్రలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగన్న, సామ పాపయ్య, లక్ష్మయ్య, జబ్బర్, యాకయ్య, కవిత, కల్యాణి పాల్గొన్నారు.

గుర్తింపు పొందిన నర్సరీల నుంచే కొనాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 24 : జిల్లాలో ధ్రువీకరించిన నర్సరీల నుంచి మాత్రమే రైతులు మిరప నారు కొనుగోలు చేయాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి మరియన్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పక్క రాష్ట్రాల నుంచి వచ్చే మిరప నారును ఎలాంటి బిల్లులు లేకుండా కొనుగోలు చేయొద్దని, గుర్తు తెలియని వ్యక్తుల నుంచి కొని మోసపోవద్దన్నారు.

విజయ్ సారధి కుటుంబానికి పరామర్శ

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 24 : సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ్‌సారధి మామ కాసర్ల సోమిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం పట్టణంలోని వారి నివాసంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శించారు.

రహదారిపై గుంతల పూడ్చివేత

రోడ్డుకు మరమ్మతు చేయిస్తు్న ఎస్సై రవికుమార్

గంగారం : ఇటీవల కురిసిన వర్షాలకు కొత్తగూడ నుంచి గంగారం వైపు వెళ్లే రోడ్డు గుంతలమయంగా మారి ప్రయాణికులు నరకయాతన పడుతున్నారు. దీంతో గంగారం ఎస్సై రవికుమార్ ట్రాక్టర్‌తో మట్టిని తెప్పించి, గుంతలను పూడ్చివేయించారు. దీంతో రహదారి సమస్య తాత్కాలికంగా పరిష్కారమవడంతో ప్రయాణికులు ఎస్సైకి ధన్యవాదాలు తెలిపారు.

మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలి

కళాశాలలో విద్యార్థుల ధర్నా

డోర్నకల్, సెప్టెంబర్ 24 : డోర్నకల్ మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ రాజాసుధపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు మంగళవారం కళాశాలలో ధర్నా నిర్వహించారు. తమను దూషిస్తూ, ఇబ్బందులకు గురిచేస్తున్న ఆమెను వెంటనే తొలగించాలని ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు భోజనం చేయకుండా కళాశాల ఆవరణలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆందోళన చేశారు. మైనార్టీ కళాశాలలో వసతులు సరిగ్గా లేవని, ప్రిన్సిపాల్ ఇబ్బందిపెడుతున్నట్లు తెలిపారు. వెంటనే మైనార్టీ కళాశాలకు రీజినల్ లెవల్ కో ఆర్డినేటర్ (ఆర్‌ఎల్‌సీ) రమేశ్‌ఖద్గర్ విద్యార్థుల నుంచి వివరాలు సేకరించారు. విద్యార్థులను ఇబ్బందులకు గురి చేసిన ప్రిన్సిపాల్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నా విరమించి భోజనం చేశారు. కార్యక్రమంలో డీటీ వీరన్న, ఆర్ఐ యాసిన్ పాషా పాల్గొన్నారు.

డోర్నకల్ మైనార్టీ కళాశాలలో విద్యార్థుల నుంచి వివరాలు తీసుకుంటున్న ఆర్‌ఎల్‌సీ రమేశ్

మానుకోటలోనే ఆర్సీవో ఆఫీస్..

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 24 : గిరిజన రీజినల్ కో ఆర్డినేటర్ కార్యాలయం మానుకోటలోనే ఉంటుందని మంత్రి సీతక్క మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములుగులో ప్రజాప్రయోజనాల కోసం సబ్ రీజినల్ కో ఆర్డినేటర్ ఆఫీస్‌ను ఏర్పాటు చేశామని, ములుగుతోపాటు మానుకోటనూ అభివృద్ధి చేస్తామన్నారు. కొంత మంది ఆర్సీవో కార్యాయలం తరలిస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు, విద్యార్థులు నమ్మొద్దని మంత్రి తెలిపారు.

28న యువ కళాకారుల ఎంపిక

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 24 : జాతీయ యువజనోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 28న జిల్లా స్థాయి యువ కళాకారుల ఎంపిక పోటీలు ఉంటాయని జిల్లా యువజన క్రీడల అధికారి అనిల్ మంగళవారం తెలిపారు. అభ్యర్థులు 15 నుంచి 29 సంవత్సరాలు లోపు ఉండాలని, జిల్లా స్థాయిలో ఎంపికైన వారిని రాష్ట్ర స్థాయికి పంపిస్తామన్నారు. జానపద నృత్యం, పాటలు, కవిత్వం, వ్యాసరచన, ఉపన్యాసం, హస్తకళల వంటి అంశాలపై ఉంటాయని ఆసక్తి గల వారు 9985233882 నంబరులో సంప్రదించాలన్నారు.

హామీలను అమలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 24 : అధికారంలో ఉన్న పార్టీలు పేదలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి సీతారాం అన్నారు. మంగళవారం పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వాలపై సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకన్న, శ్రీనివాస్, నగేశ్, రవి, సత్యనారాయణ పాల్గొన్నారు.

'జమిలి' ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 24 : దేశంలో జమిలి ఎన్నికలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టని సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ.. జమిలి ఎన్నికలు ప్రజలకు ఏవిధంగా ఉపయోగపడుతాయో మోదీ సమాధానం చెప్పాలన్నారు. భారతదేశం లాంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో జమిలి సాధ్యం కాదన్నారు. బీజేపీ ప్రజలకిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధు, వెంకన్న, శ్రీను, ఆనందరావు, మారయ్య పాల్గొన్నారు.

విద్యార్థులు కష్టపడి చదవాలి..

మహబూబాబాద్ రూరల్, సెప్టెంబర్ 24 : విద్యార్థులు చిన్నతనం నుంచే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం పట్టణంలోని కళాశాలలో జాతీయ సేవా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి పని చేసే తత్వాన్ని కలిగి ఉండాలని, లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు.కార్యక్రమంలో నాగరాజు, ఉదయ్, వంశీ పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో 180 మందికి పరీక్షలు

తొర్రూరు, సెప్టెంబర్ 24 : మండలంలోని చెర్లపాలెం గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. లక్ష్మీనరసింహ హాస్పిటల్ హన్మకొండ సహకారంతో జన వికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి అశోక్ తెలిపారు. డాక్టర్ నిఖిత్ మహిళలకు ప్రత్యేకంగా వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది సుభాష్, కృష్ణవేణి, పాషా, ప్రసన్న, సంస్థ కో ఆర్డినేటర్లు ఎం.రమ, సరిత, కారొబార్ స్వప్న, సిబ్బంది వెంకన్న పాల్గొన్నారు. 180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

తొర్రూరు మాజీ సర్పంచ్‌కి మూడేళ్ల జైలు

తొర్రూరు, సెప్టెంబర్ 24: తొర్రూరు మాజీ సర్పంచ్ ధరావత్ రాజేశ్‌నాయక్‌కు మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.4వేల జరిమానా విధిస్తూ తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత తీర్పునిచ్చారు. ఎస్సై ఉపేందర్ కథనం ప్రకారం.. 2013లో అప్పటి తొర్రూరు గ్రామ పంచాయతీ సర్పంచ్ ధరావత్ రాజేశ్‌నాయక్ జీపీ కార్యాలయంలో అర్ధరాత్రి మహిళతో పట్టుబడగా అప్పటి ఎస్సై వెంకటేశ్వర్లు కేసు నమోదు చేశారు. అప్పటి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజు విచారణ చేపట్టి కోర్టులో చార్జిషీట్ ఫైల్ చేశారు. కేసు పూర్వాపరాలను పరిశీలించిన జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత మూడు సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.4వేల జరిమానా విధించారు. ఈ తీర్పుపై తిరిగి నెల రోజుల్లో పై కోర్టులో అప్పీల్ చేసుకొనే అవకాశాన్ని కల్పించారు.

26న వాహనాల వేలం

గూడూరు, సెప్టెంబర్ 24 : వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు ఈనెల 26న వేలం వేస్తున్నట్లు ఎక్సైజ్ సీఐ భిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నల్లబెల్లం, గుడుంబా అక్రమ రవాణా కేసుల్లో పట్టుబడిన ఒక మినీ గూడ్స్, 26 ద్విచక్ర వాహనాలను వేలం వేయనున్నట్లు తెలిపారు. మినీ గూడ్స్‌కు రూ.50వేలు, ద్విచక్రవాహనాలకు రూ.20వేల ఈఎండీ విడివిడిగా తీసి, గురువారం తమ ఆఫీస్‌లో సంప్రదించాలన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ఇనుగుర్తి, సెప్టెంబర్24 :గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని నెల్లికుదురు ఎంపీడీవో బాలరాజు అన్నారు. ఇనుగుర్తి మండలం చిన్ననాగారం అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పోషణమాసం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, 3 నుంచి 6 సంవత్సరాలలోపు చిన్నారులు తప్పక పోషకాహారాన్ని తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తొర్రూరు సీడీపీవో ఇందిరమ్మ, మెడికల్ ఆఫీసర్ నందనాదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మల్లీశ్వరి, శ్రీదేవి, చిన్ననాగారం అంగన్‌వాడీలు చెడుపాక శ్రీలత, దాసరి కవిత, ఏఎన్‌ఎంలు ఉపేంద్ర, భాగ్యమ్మ పాల్గొన్నారు.

దేశంలో గాడితప్పిన పాలన

తొర్రూరు, సెప్టెంబర్ 24: దేశంలో పాలన దారితప్పి, నిరంకుశం వైపు అడుగులు వేస్తున్నదని సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి, తొర్రూరు మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, సీపీఐ జిల్లా నాయకుడు భిక్షపతి అన్నారు. మంగళవారం పట్టణంలోని విశ్రాంతి భవన్‌లో సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో 'కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమం' అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన జాతీయ విద్యావిధానం దేశ భవిష్యత్‌ను అంధకారం వైపు నడిపించేలా ఉందన్నారు. కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ప్రసాద్, ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి మంద యాకమల్లు, టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు జనార్దన్, యూటీఎఫ్ మండల అధ్యక్షుడు నాగమల్లయ్య, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ నాయకులు పాల్గొన్నారు.

అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లికుదురు, సెప్టెంబర్ 24 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తెలుగు, వృక్ష శాస్త్రం అధ్యాపక పోస్టులకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు తెలిపారు. మంగళవారం కళాశాలలో ఆయన మాట్లాడుతూ.. 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు తెలుగు సబ్జెక్టు, 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు వృక్షశాస్త్రం బోధించేందుకు అనుభవం, అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అభ్యర్థులు బీఏ, బీపీటీ, ఎంఎస్సీ బోటనీ, బీఈడీ పూర్తి చేసి ఉండాలని, ఎంపికైన వారికి నెలకు రూ.18,200 చెల్లిస్తారని అన్నారు. ఆసక్తి ఉన్నవారు 26లోపు స్థానిక మోడల్ స్కూల్‌లో ధ్రువీకరణ పత్రాలతో హాజరుకావాలని కోరారు. మోడల్‌స్కూల్‌లో గతంలో పనిచేసిన వారికి మొదటి ప్రాధాన్యం ఉంటుందని తెలిపారు.

సస్యరక్షణ చర్యలు పాటించాలి

మహబూబాబాద్ రూరల్ : పత్తి పంటలో చీడపీడలపై జాగ్రత్తలు తీసుకోవాలని మల్యాల కేవీకే ప్రాంతీయ సమన్వయకర్త మాలతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పత్తిలో ప్రధానంగా పచ్చదోమ, పేనుబంక, తామర పురుగు, తెల్లదోమ నివారణకు తగిన స్పైరోమెసిన్ వంటి మందులను పిచికారీ చేయాలని రైతులకు సూచించారు.